WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భ... గూడెం

30-1-2025





## సంక్షేమ పథకాల దరఖాస్తులను పరిశీలించాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జితేష్ వి పాటిల్
- పీఎం కూసుమ్ పథకంలో సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు అనువైన భూములు గుర్తించాలి
- వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా తగిన చర్యలు చేపట్టాలి
- క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన మొక్కలను నాటాలి

02









## గిరిజన సంస్కృతి అద్భుతం

గిరిజన విద్యార్థుల సాంస్కృతిక సమ్మేళనం, గిరిజన సంస్కృతి, సంప్రదాయం అద్భుతమని విద్యార్థులు కళ్లకు కట్టినట్లు వివరించా రని సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో డాక్టర్ శిరీష అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో జరిగిన గిరిజన విద్యార్థుల సంస్కృతి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

పాలేరు, మహా

## పులిగుండాల.. అద్భుతమే

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సాహసోపేత పర్యటన

- అడవిమార్గంలో.. కాలినడకన
- ఫిబ్రవరి నుండి ఎకోటూరిజం ప్రారంభానికి సన్నాహాలు
- అడవులను, ప్రాణవాయివును మనం కాపాడుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టును ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి పరిశీలించారు.

05

ఖమ్మం, మహా



## మిర్చి రైతులకు కనీస ధర కల్పించాలి

06

- కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు కావాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

## అవయవ దానం చేసిన యువకుడికి ఘనంగా నివాళులు



**పాలేరు, జనవరి 29, మహా:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన చేగమ్మ నివాసి బుర్ర మహేష్ కుటుంబాన్ని మాజీ డిసిసి చైర్మన్, తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్ పరామర్శించి,,మహేష్ చిత్ర పటానికి పుష్పంజలి తో నివాళ్లు అర్పించారు.ప్రమాదవశాత్తు మరణించినా కూడా తన అవయవదానంతో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులను బతికించి తను అందరికీ స్ఫూర్తిగా నిలిచాడని,ఇటువంటి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని అండగాఉండాలనికోరారు.ప్రస్తుతం బుర్ర మహేష్ తండ్రిబుర్రా వెంకన్న ఆరోగ్యంతో బాధపడుతూ, వారి కుటుంబం కూడా ఆర్థికంగా చితికిపోయిందని ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులుపగడాల నాగరాజు యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి, మాజీ వైరా మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్ , మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, చేగమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీనివాస్ యాదవ్,యాదవ్ సంఘం మండల నాయకులు దాసరి వెంకన్న యాదవ్, మక్కపల్లి రామకృష్ణ యాదవ్, భారీ సురేష్ యాదవ్, శీలం లచ్చయ్య యాదవ్,గడ్డం గంగయ్యయాదవ్ , బాలిన శ్రీశైలంయాదవ్ , కన్నెబోయిన బాబు,ఆడెపు వీరభద్రం,మల్లెబోయిన లింగయ్య యాదవ్, బత్తుల వీరాస్వామి,రాంపూడి వెంకన్న,రామాలింగం,బుర్రా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

## - జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 29, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు మరియు సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు, పీఎం కూసుమ్ పథకం, వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు మరియు ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్ లో ఇంకా నమోదు పూర్తి కానటువంటి గ్రామాల దరఖాస్తులను రేపు ఉదయం లోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరు లో 7 మరియు బూర్గంపాడు లో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే ఎక్కువ ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 31 తారీకు లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తప్పుగా బ్యాంక్ అకౌంట్ లో నమోదైనటువంటి 29 దరఖాస్తులను వెంటనే సరైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు మరియు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్ స్టేషన్




వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలి. పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్య కు వస్తుందని తెలిపారు. ఏపీవోలు ఆసక్తి గల మహిళా సమాఖ్య సంఘాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్ స్థాపనకు మన జిల్లాకు 150 ఎకరాల లక్ష్యం ఇచ్చిందని తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లభ్యత, నీటి సరఫరా లో సమస్యలను గుర్తించి పది రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గుత్తి కోయిల ఆవాసాలను, గిరిజన గూడెం లను ప్రత్యేకంగా గుర్తించడం ద్వారా వారికి త్రాగునీటి కొరత రాకుండా సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. హరితహారం లో నాటే మొక్కలు ప్లాంటేషన్ లక్ష్యాలు మరియు సాధించిన ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేటటువంటి మొక్కల ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్ప, ముష్టి గింజలు, తంగేడు, మునగ, సుబాబులు, సిస్సు ,టకొమో మరియు మందారం తదితర మొక్కలను నాటడం ద్వారా గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్లాంటేషన్ లో ఎదిగిన మొక్కలను వెంటనే అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవ్ మృతి కేసు దర్యాప్తు కొనసాగింపు

**ఖమ్మం సిటి, జనవరి 29, మహా:** ముత్తారం గ్రామ యువకుడు గొల్లమూడి కేశవ్ మరణానికి సంబంధించి అసత్య ఆరోపణలు చేయడం తగదని ముదిగొండ సిఐ మురళీ తెలిపారు. పోలీసుల విచారణ ఆధారంగా పూర్తి వివరాలు వెలుగులోకి రాబోయే వరకు నిరాధార ఆరోపణలు చేయకూడదని సూచించారు. గత ఏడాది డిసెంబర్ 25 రాత్రి కేశవ్ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు 26 ఉదయం సమాచారం అందింది. ఈ ఘటనపై మృతుడి అక్క స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని పరిశీలించగా, కుటుంబ సభ్యులు కేశవ్ మృతదేహాన్ని ఫ్యాన్ నుంచి తొలగించారని గుర్తించారు.పోలీసులు అనుమానితులుగా పేర్కొన్న ఓ మైనర్ బాలికతో పాటు మరో ఇద్దరిని విచారించగా, వారి మొబైల్ ఫోన్‌లను సీజ్ చేసి సైబర్ ల్యాబ్‌కు పంపించారు. అయితే ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో వాటిని తిరిగి అప్పగించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయింది. రిపోర్ట్ ప్రకారం, కేశవ్ మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని, ఉరి వేసుకోవడం వల్లనే మరణం సంభవించిందని స్పష్టం అయింది. అయితే, మృతదేహంపై గుర్తులు ఉన్నాయంటూ కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు నిరాధారమని పోలీసులు పేర్కొన్నారు. కేశవ్ మరణించిన రోజున విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపించగా, సబ్‌స్టేషన్ రికార్డులు పరిశీలించగా ఆ రోజు రాత్రి విద్యుత్ అంతరాయం చోటుచేసుకోలేదని తేలింది. కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు సిఐ మురళీ తెలిపారు. ఇప్పటికీ దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో, పోలీసులు నిర్లక్ష్యం వహించారని, న్యాయం చేయలేదని అసత్య ప్రచారం చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి



**ముదిగొండ జనవరి 29(మహా):** మండలపరిధిలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విధులు కొనసాగించాలని ఆర్డీఓ గరిడే నరసింహారావు అన్నారు. ముదిగొండ తహాశీల్దార్ కార్యాలయంలో మండల రెవిన్యూ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేందుకు అధికారులు పారదర్శకంగా కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులలో అనర్హులను ఎంపిక చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అనంతరం ధరణి,మీసేవ,కళ్యాణ లక్ష్మి పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరతిగతిన పరిష్కరించాలని తాహాశీల్దార్ సునీతకు ఆయన సూచించారు. ఈసమావేశంలో తహాశీల్దార్ కె సునీతాఎలిజిబెత్,ఆర్ఐలు ఎస్కే వహీదాబేగం,పి ప్రసన్నకుమార్,సర్వేయర్ పెసర ఉమామహేష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయివర్ధన్ కుటుంబానికి 5 లక్షలు చెక్కు అందజేత



**ముదిగొండ జనవరి 29(మహా ):** మధిర సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న సాయివర్ధన్ ఇటువల్ల కాలములో మృతి చెందిన విషయం విధితమే. ప్రభుత్వము మృతుడు సాయివర్ధన్ కు ప్రభుత్వము రూ 5 లక్షల ఎక్స్గ్రేషియాను మంజూరు చేయగా, ఆ చెక్కును బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ గరిడి నరసింహారావు కుటుంబసభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ కె సునీతఎలిజిబెత్,గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం వెంకయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లెట్ బాబు,మందరపు ఉపేందర్ రావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ




**ముదిగొండ జనవరి 29(మహా ):** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు 87 మందికి ఆర్డీఓ గరిడే నరసింహారావు తాహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి నగదును లబ్ధిదారులు జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ కె సునీతఎలిజిబెత్, ఆర్ఐలు ఎస్కే వహీదాబేగం,పి ప్రసన్నకుమార్, సర్వేయర్ పి ఉమామహేష్,జడ్పిటిసి మాజీ బుల్లెట్ బాబు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌని అమావాస్య సందర్భంగా స్థంభాద్రి సేవా సమితి వితరణ



**ఖమ్మం సిటి, జనవరి 29, మహా:** స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో మౌని అమావాస్య సందర్భంగా రూ. 61,000 విలువైన గో దాణా, అంగన్వాడీ స్కూల్స్‌కు వాటర్ ఫిల్టర్లను విరాళంగా అందించారు. గో దాణా స్థానిక గొల్లగూడెం, టేకులపల్లి గోశాలలకు అందించగా, అంగన్వాడీ స్కూల్స్‌లో మాల మైసమ్మ, శ్రీనివాసనగర్ కేంద్రాలకు విరాళాలు అందాయి. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, దాతలు, మార్కెట్ వ్యాపారులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు



**వైరా, జనవరి 29, మహా:** వైరా నియోజకవర్గ కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులు, ఓనర్స్, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర పాల్గొని, వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండి రవాణా నిబంధనలు పాటించాలని కోరారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల వేడి

- షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్
- ఫిబ్రవరి 27న పోలింగ్
- మార్చి 3న ఫలితాలు
- ఉపాధ్యాయ అభ్యర్థుల వ్యూహాలు
- ఉపాధ్యాయుల సమస్యలపై హామీలు

**ఖమ్మం, జనవరి 29, మహా:** తెలంగాణలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికలలో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ప్రచారం వేడెక్కింది. తెలంగాణ ఎన్నికల సంఘం ప్రకారం, ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు నామినేషన్లు స్వీకరించి, ఫిబ్రవరి 11న స్క్రూటినీ నిర్వహించి, ఫిబ్రవరి 13న ఉపసంహరణకు చివరి గడువు నిర్ణయించబడింది. పోలింగ్ ఫిబ్రవరి 27న నిర్వహించనున్నారు. మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

## ఓటర్ల సంఖ్య పెరిగిన ఎన్నికలు

ఈ ఎన్నికలు ప్రాముఖ్యంగా మారాయి. 2019 ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో 20,500 ఓటర్లు ఉన్నప్పటికీ, 2024 ఎన్నికలలో 25,000కు పైగా ఓటర్లు ఉన్నారు. ఈ మార్పు ఉపాధ్యాయ వర్గాల్లో భారీ మద్దతు కసరత్తును ప్రేరేపించింది.

## అభ్యర్థుల వ్యూహాలు, హామీలు

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రధాన అజెండా గా ముందుకు వచ్చారు. వేతనాలు, పదోన్నతులు, సంక్షేమ పథకాలు తదితర హామీలతో ఉపాధ్యాయులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలు ఉత్కంఠరహితంగా మారవచ్చు, ఈ ఎన్నికల ఫలితాలు ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉండాలని ఆశిస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాలు, వసతుల ఏర్పాట్లు

ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు ప్రాథమిక ఏర్పాట్లపై దృష్టి సారించారు. మండల కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాలను సౌకర్యవంతంగా ఏర్పాటు చేస్తున్నారు. మౌలిక సదుపాయాలు – తాగునీరు, విద్యుత్తు, ప్రహరీలు, మరుగుదొడ్లు మొదలైనవి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా వెయ్యి ఓటర్లను అనుమతించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి.

## ప్రచార వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక

ఉపాధ్యాయ సంఘాలు తమ అభ్యర్థుల ఎంపికపై మరింత కఠినంగా ఆలోచిస్తు న్నారు. అభ్యర్థులు ఇచ్చే హామీలను సమీక్షిం చి, వారి గత పనితీరును పరిశీలిం చి, సం ఘాలు తమ నిర్ణయాలు తీసుకుం టున్నాయి.

## ఉపాధ్యాయ సమస్యలపై హామీలు

ఈ ఎన్నికల ద్వారా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశ ఉంచుకున్నారు. అభ్యర్థులు మెరుగైన వేతనాలు, పదోన్నతుల, సంక్షేమ పథకాల అమలుకు హామీలు ఇస్తున్నారు. ఎన్నికల ఫలితాలు ఉపాధ్యాయ వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

## పారదర్శక ఎన్నికలు

ఎన్నికల ప్రక్రియ సాంకేతికంగా మరింత పారదర్శకంగా సాగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆధునిక పద్ధతులలో ఓటర్ల గుర్తింపు విధానాలు అమలు చేస్తుండగా, పోలింగ్ కేంద్రాలలో సాంకేతిక సమస్యలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

## ఉపాధ్యాయ సంఘాల ఆశలు

ఈ ఎన్నికలు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కీలకంగా మారనున్నాయి. ఉపాధ్యాయ వేతనాలు, పదోన్నతులు, సంక్షేమం పై ఈ ఎన్నికల ఫలితాలు ప్రభావం చూపుతాయని భావిస్తున్నారు. 24,905 మంది ఓటర్లతో ఈ నియోజకవర్గంలో ఉత్కంఠ అధికంగా ఉంది. ఈ ఎన్నికల నిర్వహణలో అన్ని ఏర్పాట్లు పూర్తవ్వడంతో, ఉపాధ్యాయ వర్గాలు ఇప్పుడు మరింత ఉత్సాహంగా ఎన్నికల ఫలితాలను ఎదురుచూస్తున్నాయి.

# విద్యార్థి కుటుంబానికి చెక్కు అందజేసిన ఆర్డీవో

**మధిర రూరల్, జనవరి 29, మహా:** గత ఏడాది చివరి రోజు మధిర మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఉన్న ముదిగొండ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కళాశాలలో చదువుతూ ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల రూపాయల చెక్కును బుధ'వారం ఖమ్మం ఆర్టీవో నరసింహారావు విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ముది గొండ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సునీత ఎలిజబెత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుల్లెట్ బాబు, స్కూల్ చైర్మన్ చప్పిడి వెంకట్రావు టి జి పి ఏ భద్రాద్రి జోన్ కమిటీ జనరల్ సెక్రెటరీ సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ చప్పిడి అనూష, స్కూల్ కమిటీ ఉపాధ్యక్షులు కట్టకూరు ఉమారావు లతో కలిసి తల్లిదండ్రులు మాడుగుల రాంబాబు -సునీత లకు చెక్కును అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ని గత ప్రభుత్వాల కాలంలో అమలు కావడం కష్ట సాధ్యంగా ఉండేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో చిత్తశుద్ధిని కలిగి ఉన్నదని చెప్పడానికి విద్యార్థి కుటుంబానికి హార్దిక చేయూతనివ్వడమే నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు బుల్లెట్ బాబు పేర్కొన్నారు.

FOLLOW: @ANNTELUGU
30-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా కర్నాటి రామకోటేశ్వర రావు ఏకగ్రీవ ఎన్నిక



**మధిర రూరల్, జనవరి 29 , మహా:** మధిర రైతు వేదికలో జరిగిన సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకుడు మిట్టపల్లి సతీష్ అధ్యక్షతన ఆత్మ కమిటీ డైరెక్టర్లు, బిఎఫ్ఏసీ కమిటీ సభ్యుల సమక్షంలో కర్నాటి రామకోటేశ్వర రావు ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఫార్మర్స్ అడ్వైసరీ కమిటీకి కొప్పుల గోవిందరావు (లచ్చగూడెం), నల్లమోతు సత్యనారాయణ (రామాపురం, బోనకల్)ను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు కె. సాయి దీక్షిత్ (మధిర), పి. వినయ్ కుమార్ (బోనకల్), బి. సాయి శివ (ఎర్రుపాలెం), వై. మానస (చింతకాని), టి. వేణు యాదవ్ (ముదిగొండ), వ్యవసాయ విస్తరణ అధికారులు టి. జిష్ణు, బి. అమృత, కె. గురుమూర్తి, టి. సింధూర్, ఎన్. నాగసాయి, ఆత్మ సిబ్బంది రమేష్ (బిటిఎం), బి. కార్తిక్ (ఎటిఎం) పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకే అందించాలి



**వైరా, జనవరి 29, మహా:** వైరా మండల తహసిల్దార్‌కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను అర్హులకే అందించాలని, వాటి మంజూరులో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు మాట్లాడుతూ, పేదలు, అతినిరుపేదల పరిస్థితి దయనీయంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన హామీల ప్రకారం న్యాయంగా పథకాలను అమలు చేయాలని అన్నారు. కానీ అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు తమ అనుకూలమైన వారికి మంజూరు చేసేందుకు పైరవీలు చేస్తున్నారని, ఈ వ్యవహారంపై అధికారుల పర్యవేక్షణ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తడకమళ్ల సీతారాములు, నూణావత్ శ్రీను, గుడ్ల నాగేశ్వరరావు, బత్తుల మోహనరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకే అందాలి




**ఖమ్మం అర్బన్, జనవరి 29, మహా:** ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను అర్హులకే అందించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఖమ్మం తహసిల్దార్ కార్యాలయం ఎదుట మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గ్రామ సభల్లో అర్హుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని, పైరవీకారులకు తావు లేకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలు పథకాలకు నోచుకోకపోతే, ఆ వైఫల్యాలకు సంబంధిత అధికారులనే బాధ్యులుగా ప్రకటించి తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, నాయకులు కే. శ్రీను, సత్తార్, కే. శ్రీనివాస్, నరసింహారావు, లెనిన్, జాస్మిన్, రామారావు, శారద, సుజాత, వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలన సెమి రెసిడెన్షియల్‌గా మార్చాలి



**పాలేరు, జనవరి 29, మహా:** కూసుమంచి మండలంలో ప్రచారం నాణ్యమైన ఉచిత విద్య అందించుటకు ప్రభుత్వ పాఠశాలల ను దశలవారీగా సెమి రెసిడెన్షియల్ స్కూల్ గా మార్చి, ప్రైవేటు పాఠశాలలను నిషేధించాలనే ప్రధాన ఉద్దేశంతో త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన సందర్భంగా కూసుమంచిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. 2014లో స్పెషల్ టీచర్ల వివరాలను సేకరించిన ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019 నుండి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి పెన్షన్ బెనిఫిట్ కు వర్తింప చేసిందని, కానీ మన రాష్ట్రములో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు కానీ, ఎమ్మెల్సీలు గాని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.

# గిరిజన సంస్కృతి అద్భుతం

**సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో డాక్టర్ శిరీష**
**సంస్కృతి కాపాడుకోవాలి**
**ఖమ్మం డీఈవో సోమశేఖర శర్మ**
**కూసుమంచి ఉన్నత పాఠశాలలో..**



**పాలేరు, జనవరి 29,మహా:** గిరిజన విద్యార్థుల సాంస్కృతిక సమ్మేళనం, గిరిజన సంస్కృతి, సంప్రదాయం అద్భుతమని విద్యార్థులు కళ్లకు కట్టినట్లు వివరించారని సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో డాక్టర్ శిరీష అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో జరిగిన గిరిజన విద్యార్థుల సంస్కృతి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత ముఖ్య అతిథులు సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో(గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) డాక్టర్ శిరీష, ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సోమ శేఖర శర్మలను విద్యార్థులు గిరిజన సంప్రదాయంలో డప్పు చప్పుల్లతో ఘనంగా ఆహ్వానించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు, వంటకాల ప్రదర్శన జీసీడీవో డాక్టర్ శిరీష ప్రారంభించారు. అనంతరం తిలకించి విద్యార్థులను అభినందించారు. తీజ్ వేడుకలను డీఈవో సోమశేఖర శర్మ ప్రారంభించారు. తమ సంప్రాదాయం ప్రకారం ప్రత్యేక బుట్టల్లో గోధుమలను వేసి పెంచిన తీజ్ బుట్టలను ఎత్తుకొని విద్యార్థుల చేసిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులతో కలిసి అధికారులు నృత్యాలు చేసి ఉత్సాహ పరిచారు. సేవాలాల్ మహరాజ్ వేషధారణ అందరిని ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈవో రాయల వీరస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీసీడీవో డాక్టర్ శిరీష మాట్లాడారు. రాష్ట్రంలోనే గిరిజన విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలో ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జీసీడీవో ఎం తులసి, ఏఎంవో కేశవపట్నం రవికుమార్, సీఎంవో రాజశేఖర్,నేలపట్ల ప్రధానోపాధ్యాయులు బీవీ రామాచారి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### చిత్రాలు, హస్త కళలు అద్భుతం

చిత్రాలను, హస్త కళలు అద్భుతంగా ఉన్నాయని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. హస్తకళలు , చిత్రాల తయారీలో విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. మోక్షానంద్ అనే విద్యార్థి చిత్రాలను పరిశీలించి మెచ్చుకున్నారు. డీఈవో సోమశేఖర శర్మ మాట్లాడుతూ.. సంస్కృతి , సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. గిరిజన బిడ్డలు కూడా చదువులో రాణించి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో రాయల వీరస్వామి మాట్లాడుతూ.. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన బోధన జరుగుతుందన్నారు. గిరిజన డ్యాన్సులతో విద్యార్థులు ఉర్రూతలుగించారు. కోలాటం అందరిని అలరించింది.







## రామదాసు జయంతి ఉత్సవాలు



**నేలకొండపల్లి, జనవరి 29 మహా:** కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలను వచ్చే నెల 1,2, 3 తేదీలలో నిర్వహించనున్నారు. భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, పాలనా యంత్రాంగం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం. శ్రీ భక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్తంగా ఉత్సవాలను నిర్వహించనున్నారు. జయంతి ఉత్సవాల కు సంబంధించిన కరపత్రాలను బుధవారం రామదాసు ధ్యాన మందిరంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆవిష్కరించారు. ఉత్సవాలను 1 వ తేదిన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లతో పాటు ఎంపి, ఎమ్మెల్సీలు హాజరువుతున్నట్లు నిర్వహకులు తెలిపారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆరు పథకాలలో రాజకీయ జోక్యంను నివారించాలి

**నేలకొండపల్లి, జనవరి 29 మహా:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం ను నివారించాలని సీపీఐ ఎంఎల్ మాస్లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి ప్రతం ను స్థానిక తహశీల్దార్ కు అందించారు. ఈ ' సందర్భంగా ఆయన మాట్లాడారు... పథకాలలో అర్హత కలిగిన వారికి మాత్రమే పథకాలు అందించాలని కోరారు. పథకాలలో ప్రభుత్వం విధి విధానాలు అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభలలో ప్రకటించిన వారిలో ఎక్కువ మంది అనర్హులు ఉన్నారని మండిపడ్డారు. సమగ్ర విచారణ నిర్వహించి, అర్హత కలిగిన వారిని లబ్దిదారులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పైరవీకారుల పెత్తనం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిర్రా బిక్షం, రామదాసు, అనిత, నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా ను అరికట్టాలి... బీజేపీ మండలం లో ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని వాటిని వెంటనే అరికట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్' చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె కృష్ణారావు, సయ్యద్ మోహినుద్దీన్, కె.నాగేశ్వరరావు, తొగాటి నాగచారీ,నాగసాయి, నరసింహారావు, గణేష్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండల ప్రాజెక్టుకు సందర్శకులు పెరగాలి

- ఎకో టూరిజంను ఫిబ్రవరి నుండి ప్రారంభానికి సన్నాహాలు
- అడవులను, ప్రాణవాయువు ఇచ్చే ప్రకృతిని మనం కాపాడుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అడవి మార్గంలో కాలినడకన పులిగుండల ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి -29:మహా:** పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువు, గుట్టల నుండి జాలూవారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహోద్లం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం, పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, అటవీ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్గి తెగులు నివారణతో మరింత దిగుబడి



**పాలేరు, జనవరి 29, మహా:** కూసుమంచి మండలంలోని కొత్తూరు, ఎర్రగడ్డ తండా, దుబ్బ తండాలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో అక్కడ అగ్గి తెగులు గమనించడం జరిగిందని దీని నివారణకు గాను, ట్రైసైక్లోజోల్ం మాంకోజెబ్ 2.5 గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా ఆకుముడత పురుగు నివారణకు ఎసిఫేట్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ఫ్యూబెండమైడ్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ వంటి మందులను వాడాలి.అదేవిధంగా వరిలో ఆకు చుట్టు పురుగు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ పురుగుని గమనించినట్లయితే సస్యరక్షణలో భాగంగా తొలిదశలో ఏసిఫెట్ 1.5 గ్రా లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ 2గ్రా లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లి లేదా ఫ్లబెండియామైడ్ 0.25 గ్రా లేదా 0.1 మి.లి , లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మానస, రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ నియామకం



**బోనకల్,జనవరి 29, మహా:** సంగారెడ్డి పట్టణంలో గత నాలుగు రోజులుగా కొనసాగిన సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభ అత్యంత జయప్రదంగా ముగిశాయి. చివరి రోజైన మంగళవారం కార్యదర్శి, నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికతో మహాసభల ప్రక్రియ దిగ్విజయంగా ముగిసింది.సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జాన్వెస్లీ ఎన్నికవడం పట్ల కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్,కెవిపిఎస్ మండలం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్ మాట్లాడుతూ జాన్ వెస్లీ,గతంలో డీవైఎఫ్ఐ,కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు.జాన్ వెస్లీ దళితవర్గం నుంచి మొట్టమొదటిసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వడం పట్ల కెవిపిఎస్ తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఏసుపోగు బాబు, ఉప్పర శీను,బంక శ్రీను తదితరులు ఉన్నారు.

## గ్రామీణ వైద్యులపై ప్రభుత్వ దాడులు హేయమైన చర్య



**బోనకల్,జనవరి 29, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇవ్వాలని బోనకల్లో జరిగిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆర్ఎంపీడబ్ల్యూఏ టీఎస్ సర్వసభ్య సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు ప్రధాన కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావు తెలిపారు.మండల పరిధిలో రావినూతల గ్రామంలో మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యులు గోపి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కాలంలో గ్రామీణ వైద్యులపై దాడులు చేస్తున్నారని ఈ దాడులను తక్షణమే నిలిపివేయాలని గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తానని చెప్పి మేనిఫెస్టోలో పెట్టి మరిచిపోయారనీ,తక్షణమే ఆర్ఎంపి వైద్యులకు శిక్షణ ఇచ్చి ప్రభుత్వం గుర్తింపునిచ్చి గ్రామాల్లో గ్రామీణ వైద్యుల్ని వాడుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వి రామారావు హసన్,గోపి మాధవరెడ్డి రహీం ఖాసిం అవుకు వెంకటేశ్వర్ల తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ గా (మధిర) కర్నాటి రామకోటేశ్వర రావు భాధ్యతలు స్వీకరణ

**బోనకల్, జనవరి 29, మహా:** మధిర రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) మిట్టపల్లి సతీష్ అధ్యక్షతన ఆత్మ కమిటీ డైరెక్టర్లు,బిఎఫ్ఏసీ కమిటీ సభ్యులు కర్నాటి రామకోటేశ్వర రావుని ఏకగ్రీవంగా ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ ఫార్మర్స్ అడ్వైసరీ కమిటీ కి కొప్పుల గోవింద రావు(లచ్చగూడెం),నల్లమోతు సత్యనారాయణ(రామాపురం, బోనకల్) ఎన్నిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.కె. సాయి దీక్షిత్(మధిర), పి. వినయ్ కుమార్(బోనకల్), బి. సాయి శివ(ఎర్రుపాలెం), యెస్. మానస(చింతకాని), టి. వేణు యాదవ్(ముదిగొండ), వ్యవసాయ విస్తరణ అధికారులు టి. జిష్ణు, బి. అమృత, కె. గురుమూర్తి, టి. సింధూర్, ఎన్. నాగసాయి మరియు ఆత్మ సిబ్బంది రమేష్(బిటిఎం) పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



**బోనకల్, జనవరి 29, మహా:** నూతనంగా నిర్మించిన మూడవ రైల్వే లైన్ తనిఖీ నిమిత్తం బుధవారం బోనకల్ రైల్వే స్టేషన్ కు విచ్చేసిన రైల్వే డిఆర్ఎం భర్తేష్ కుమార్ జెన్ కు అఖిలపక్ష నాయకులు స్థానికులతో కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగినది.117 వ గేట్ వద్ద రాకపోకలు జరగకుండా పూర్తిగా మూసివేయడం వలన గేట్ కు ఉత్తరం వైపు ఉన్న వారికి ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, దూర ప్రాంతాలకు వెళ్లాలంటే శాతవాహన, ఇంటర్ సిటీ,పద్మావతి లాంటి ఎక్స్ప్రెస్ లు నిలుపుదల చేయాలని, రిజర్వేషన్ల కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ,సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్,దొండపాటి నాగేశ్వరరావు,బిజెపి జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్,జిల్లా యువ మోర్చా కార్యదర్శి జంపాల రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించాలి




**కామేపల్లి జనవరి 29(మహా న్యూస్ ):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు ఎన్వి రాకేష్ అన్నారు జిల్లా పార్టీ పిలుపులో భాగంగా ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ సుధాకర్ కు ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు. నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని నిజమైన అర్హులు ఎవరైతే ఉన్నారో వారి గ్రామ సభ ద్వారా గుర్తించి ఇవ్వాలని తెలిపారు.

# కేజీబీవీ సిబ్బంది సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి



**కామేపల్లి జనవరి 29 (మహా):** ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల సిబ్బంది సమ్మె కాలపు జీతాలు వెంటనే చెల్లించాలని బుధవారం మండల పరిధిలోని పాత లింగాల లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో టీ ఎస్ యూ టీ యఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కస్తూరిబా సిబ్బందిపై కపటి ప్రేమ చూపించడం సరైన పద్ధతి కాదని అన్నారు ఎన్నికల ముందు ఓడ మల్లన్న ఎన్నికలు దాటిన తర్వాత బోడ మల్లన్న సిద్ధాంతం తీసుకురావడం సరికాదని గుర్తు చేశారు ప్రభుత్వం చర్చలను తగు నిబంధనలతో సర్దుచెప్పివిరమణ తదుపరి చర్చలు భాగంగా సమ్మె కాలపు జీతాలు చెల్లిస్తామని ఇంతవరకు చెల్లించకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు ప్రభుత్వం తక్షణమే వారికి జీతాలు చెల్లించాలని కోరారు కనీస వేతన చట్టం అమలులో లేకుండా కార్మిక చట్టాన్ని తుంగలోకి తొక్కుతూ పాలకులు ఇష్టారాజ్యం వ్యవహరిస్తున్నారని పాలకులు వ్యవస్థ సమస్యలను తీర్చడంలో ముందుండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం నరసింహారావు స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరా కోసం సమిష్టిగా కృషి

**ఖమ్మం సిటి, జనవరి 29, మహా:** రానున్న వేసవిలో విద్యుత్ అంతరాయాలు లేని సరఫరా కోసం సమిష్టిగా కృషి చేయాలని నోడల్ ఆఫీసర్, జి. నాగప్రసాద్ సూచించారు. ఈ మేరకు ఆయన మామిల్లగూడెం సర్కిల్ ఆఫీసులో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రణాళిక ప్రకారం, సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలో విద్యుత్ డిమాండు ఆధారంగా తీసుకోవలసిన చర్యలపై లోతుగా చర్చించారు. జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేందర్ , డివిజనల్, సబ్ డివిజనల్ అధికారులు, సెక్షన్ ఆఫీసర్లు ప్రత్యేక సమీక్షలు నిర్వహించాలని సూచించారు. అత్యవసర సేవల కోసం ఇంటర్ లింకింగ్ లైన్స్ వ్యవస్థను పటిష్టపరచాలని, విద్యుత్ అంతరాయాలు తక్షణమే పరిష్కరించేందుకు ఎమర్జెన్సీ రెస్టోర్ టీమ్ వాహనాలను ఉపయోగించాలని ఆదేశించారు. రబీ పర్యావధిలో విద్యుత్ సరఫరాకు అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

## కొరిపల్లి శ్రీనివాస్‌ను డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అభినందనలు

**ఖమ్మం సిటి, జనవరి 29, మహా:** శ్రీ అభయ హాస్పిటల్, కూరపాటి పిల్లల వైద్యశాల చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , థియోలాజికల్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ అవార్డు పొందిన కొరిపల్లి శ్రీనివాస్ ని శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, "తల్లి, తండ్రి, కూతురు పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా మీరు ప్రజలకు చేస్తున్న సేవలకి మంచి గుర్తింపు లభించింది. మీ ఈ అద్భుతమైన విజయంతో మీరు ఇతరులకు మార్గదర్శకంగా నిలిచారు" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది నాగేశ్వరరావు, నజీర్, రవి ఇతరులు కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ శుభవాక్యాలకు, కొరిపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ పొందిన ఈ డాక్టరేట్ అవార్డు, వారి ఆత్మవిశ్వాసం ప్రజలకి చేస్తున్న సేవలకీ ప్రతిఫలం కావడంతో, స్థానిక సమాజం వారు గొప్ప గౌరవం ప్రకటించారు.





# మిర్చి రైతులకు కనీస ధర కల్పించాలి

## కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు కావాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**వైరా, జనవరి 29, మహా:** తెలంగాణలో మిర్చి రైతులకు కనీస ధర కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలం గాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిర్చి క్వింటాళ్లకు 20,000 రూపాయలు కనీస ధర నిర్ణయించి, నాఫేడ్ మరియు మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా, మిర్చి రైతుల పరిస్థితిపై మాట్లాడిన బొంతు రాంబాబు, "మిర్చి ధరల సగం తగ్గడం, భవిష్యత్తులో ధరపై ఆశ లేకపోవడం, పంట తెగుళ్లతో నష్టపోవడం వలన రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభానికి లోనవుతున్నారు" అన్నారు. 2023 జనవరిలో 25,000 రూపాయల కంటే ఎక్కువ ధర పలికిన మిర్చి, 2024 జనవరిలో 19,000 రూపాయలకు, 2025 జనవరిలో 12,000-13,000 రూపాయలకు తగ్గిపోయిందని ఆయన తెలిపారు. 2023 సీజన్లో 25,000 రూపాయల ధర పలికిన మిర్చి, 2024 జనవరిలో 19,000 రూపాయలకు, 2025 జనవరిలో 12,000-13,000 రూపా యలకు తగ్గిపోయిందని ఆయన అన్నారు. "మిర్చి రైతులు పెట్టుబ డులతో వ్యవసాయం చేసి, అప్పుల బారిన పడి ఆత్మహత్యలకు ముంచేస్తు న్నార" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి సాగు విస్తీర్ణం కూడా భారీగా తగ్గిందని, 4.5 లక్షల ఎకరాల నుండి 2.34 లక్షల ఎకరాలకు పరిమితం అయ్యిందని తెలిపారు. అంతేకాక, 40 శాతం పంట తెగుళ్లతో నష్టపోయినట్లు ఆయన వెల్లడించారు. "మిర్చి ధరలు తగ్గడం, అంతర్జాతీయ ఎగుమతుల ఉత్పత్తి లేకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు" అన్నారు. ఈ సమావేశంలో, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, క్వింటాల్ 20,000 రూపాయలకు కనీస ధరను నిర్ణయించి కొనుగోలు చేయాలని రైతు సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. "మిర్చి పంట సాగు వల్ల వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయి. కనీస ధర ద్వారా రైతులు ఆర్థికంగా స్థిరపడతారు" అన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, వైరా పట్టణ నాయకులు సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, మండవ బ్రహ్మేశ్వర రావు, రాచ్చబంట్టి బద్రిన్న, రాందాసు, ఇమ్మడి గోపాలరావు, బాబు, మిర్చి రైతులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ప్రశంస పత్రాలు

**ఖమ్మం సిటి, జనవరి 29, మహా:** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసులవారి ప్రశంసలు కురిపించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించటం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ప్రజల్లో అవగాహన కల్పించిన ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల కృషిని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అభినందించారు. నెహ్రూ యువ కేంద్రం మరియు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలో వారం రోజులపాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, ఉమెన్స్ కాలేజీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ, "ద్విచక్ర వాహనాలు నడుపుతప్పుడు హెల్మెట్ ధరించటం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకపోవడం, మద్యం తాగి వాహనం నడపకూడదని, ఫోర్ వీలర్స్ నడపుతూ సీట్ బెల్ట్ ధరించటం మరియు అత్యవసర వాహనాలకు దారి ఇవ్వటం వంటి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని" సూచించారు. అలాగే, వారు "ఆక్సిడెంట్ జరిగినప్పుడు గాయపడినవారిని వెంటనే హాస్పిటల్‌కు పంపించి చికిత్స అందించడం, 108కు లేదా పోలీసులకు సమాచారం




ఇవ్వడం, వేగాన్ని నియంత్రించడం, ఆటోలో ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకువెళ్ళకూడదని" సూచించారు. రాత్రి సమయంలో నిద్ర వచ్చినప్పుడు పార్కింగ్ ఏరియాలో




వాహనాన్ని పెట్టి నిద్రపోవడం కూడా వారి సూచనల్లో ఉంది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మోహన్ బాబు, ఆర్ ఐ పెదరు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
30-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# శానిటేషన్ పనులపై కమిషనర్ ఆగ్రహం



**ఖమ్మం, జనవరి 29, మహా:** శానిటేషన్ పనులపై మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్ పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సానిటరీ ఇన్స్పెక్టర్ ను సస్పెండ్ చేస్తూ, మరికొందరికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ విజిట్ లో భాగంగా అసిస్టెంట్ కమిషనర్ తో కలిసి 21వ , 41వ డివిజన్లలో పర్యటించారు. 21వ డివిజన్లో, పర్యటన సందర్భంగా అక్కడి జవాన్, శాలరీ సూపర్వైజర్, సెంటర్ ఇన్స్పెక్టర్‌తో మాట్లాడారు. వారు డివిజన్లో పని చేస్తున్న వర్కర్ల హాజరును, వారి పని గమనికలను పరిశీలించారు. సిబ్బంది హాజరు, ఆబ్సెంట్ల జాబితాను రిజిస్టర్ లో సరిచూసారు. 21వ డివిజన్లో శానిటేషన్ ప్లాన్ లేకపోవడంతో, సూపర్వైజర్ సాంబయ్య కి సోకస్ నోటీస్ ఇవ్వడం జరిగింది. అలాగే, సానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ ని సస్పెండ్ చేయడం జరిగింది. కమిషనర్ ప్రతి డివిజన్లో జవాన్ అటెండెన్స్ రిజిస్టర్లో సానిటరీ ఇన్స్పెక్టర్ సిగ్నేచర్ , ఆ డివిజన్ కార్పొరేటర్ సిగ్నేచర్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఏ రోజు ఎంత మంది వర్కర్లు వచ్చారన్నది వారికి తెలియజేయాలని ఆదేశించారు. 41వ డివిజన్లో, రోడ్డు మీద చెత్త ఉన్నందుకు జవాన్‌ను మందలించి, తిరిగి అలాంటి ఘటనలు కనిపించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఒక రెస్టారెంట్ వారు రోడ్డు మీద చెత్త విసిరినందున, ఆ చెత్త శుభ్రం చేయించి వారికి జరిమానా విధించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రతి డివిజన్లో, ప్రతి వారానికీ ఒక డివిజన్ ఎంపిక చేసి, అందులోని కాలువలను శుభ్రం చేయాలని కమిషనర్ సూచించారు. కాలువలు శుభ్రం చేయని సానిటరీ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. లకారం ట్యాంక్ బండ్ లో, మొక్కలు పెంపకం, డివైడర్ మెయింటెనెన్స్, శానిటేషన్ పనులను పరిశీలించారు. అక్కడి సూపర్వైజర్‌తో మాట్లాడుతూ, రోజుకి ఎంత మంది వర్కర్లు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ చర్యలు శానిటేషన్ పనుల వేగవంతమైన పరిష్కారం కోసం తీసుకున్నప్పటికీ, ప్రజల ఆరోగ్యమే ముఖ్యమైన లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ అంగీకరించారు.

## మహిళలకు రాజకీయాధికారాన్ని కల్పించాలి



**ఖమ్మం , జనవరి 29, మహా:** దేశజనాభాలో సగం భాగం ఉన్న మహిళలకు రాజకీయ అధికారం లేకుండా మహిళల సమస్యలు పరిష్కారం కావని, స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా రాజకీయ అధికారం అడుకోవడం సిగ్గుచేటని బాగం హేమంతరావు అన్నారు. మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్. ఐ. డబ్ల్యు) ఖమ్మం జిల్లా జనరల్బాడీ సమావేశం బుధవారం పోటు కళావతి అధ్యక్షతన ఖమ్మం గిరిప్రసాద్భవన్లో జరిగింది. ఈ సమావేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్న సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ రాజకీయపార్టీలకు ఎన్నికల సమయంలో ఓట్లకోసం మహిళలు గుర్తుకొస్తారుకాని అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలను విస్మరిస్తున్నారన్నారు. మహిళా సాధికారితపై మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. టీవీసీరియల్లలో మహిళలను విలన్గా చిత్రీకరించడం వలన ప్రజలలో చులకన భావన ఏర్పడుతుందని దీనిని అదుపు చేయాలని హేమంతరావు కోరారు.

## సీడీసీ చైర్మన్‌గా సూర్యనారాయణ రెడ్డి

**పాలేరు, జనవరి 29,మహా:** నేలకొండపల్లి కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ (సీడీసీ)గా కూసుమంచి మండలం ఈశ్వరమాదారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ షుగర్ అండ్ కేన్ కమిషనర్ డాక్టర్ జి. మల్సూర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కి నూతన కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన గుదిమళ్ల మధు, చెన్నారం గ్రామానికి చెందిన జోగుపర్తి కృష్ణారావులతో పాటు షుగర్ ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై. కోటయ్యను, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. అప్పారావులను సభ్యులుగా నియమించారు. ఈ కౌన్సిల్ రాబోవు మూడేళ్ల కాలం లేదా తదుపరి ఉత్వర్వులు వచ్చేంత వరకు కొనసాగుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి ఆశీస్సులతోనే తమకు ఈ పదవులు దక్కినట్లు యరబోలు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. చక్కెర కార్మాగారం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. అయితే సీడీసీ చైర్మన్ గా సూర్యనారాయణ ఎంపిక పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ కోసం పదేళ్ళు పోరాటం చేసిన కాంగ్రెస్ నేతకు గౌరవం లభించినట్లైందని, అందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు, కృతజ్ఞతలు చెబుతున్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 29 , మహా.** గిరిజన బాలుర గురుకుల పాఠశాల మరియు వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం మరియు సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. మంచినీటి ట్యాపులు లీకేజ్ నీకు గమనించిన కలెక్టర్ స్వయంగా టాప్ ను బిగించారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారిని, మరియు విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న అన్నం పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భోజనం వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహంలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. వసతి గృహం మరియు పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లు మరియు వసతులు నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గానికి ఎన్నికైన నున్నా



**ఖమ్మం, జనవరి 29, మహా:** జనవరి 25 నుండి 28 వరకు నాలుగు రోజుల పాటు సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు అత్యంత ఉత్సాహపూరితంగా జయప్రదంగా జరిగాయని ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు. ఖమ్మం జిల్లా నుండి 60 మంది ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొన్నారు. నూతన రాష్ట్ర కమిటీకి 60 మంది సభ్యులను మహాసభ ఎన్నుకోగా రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది. 15 మందితో కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా నుండి పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా, రాష్ట్ర కేంద్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తుండగా, నున్నా నాగేశ్వరరావు కార్యదర్శివర్గంలోకి కొత్తగా ఎన్నుకోబడినాడు. ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర కమిటీలోకి యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతితో పాటు నూతనంగా బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావులకు ప్రాతినిధ్యం లభించింది. ప్రత్యేక ఆహ్వానితులుగా బుగ్గవీటి సరళను తీసుకున్నారు. 2015 నుండి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 2017 నుండి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నున్నా నాగేశ్వరరావు తొలిసారిగా రాష్ట్ర కార్యదర్శివర్గంలోకి ప్రాతినిధ్యం లభించింది. 17 సం.ల వయస్సులోనే ఉద్యమబాట పట్టి 42 సం.లుగా పూర్తికాలం కార్యకర్తగా, అనేక విద్యార్థి, యువజనోద్యమాలను నిర్వహించాడు. రాష్ట్ర వ్యాపితంగా మద్యపాన నిషేధ, గుట్కా వ్యతిరేక ఉద్యమాలు, నిరుద్యోగ సమస్యలపై జనార్ధన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రైవేటు మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలను నిలిపివేయాలని జరిగిన ఉద్యమాలలో కీలకమైన పాత్ర పోషించాడు. 2007%-%08 సం.లలో ఉధృతంగా జరిగిన భూపోరాటాలలో చురుకైన పాత్ర పోషించాడు. భూపోరాటాలలో 5 సార్లు జైలుకు వెళ్ళాడు. ఈ కాలంలో పదుల సంఖ్యలో కేసులు, అరెస్టులు, లాఠీ దెబ్బలు, నిర్బంధాన్ని ఎదుర్కొన్నాడు. నేటికి 10 కేసులు ఎదుర్కొంటున్నాడు.